
“రాయలసీమలో ఫ్యాక్షనిజం, దేశంలో నక్సల్స్ సమస్య గిరిజన బెటాలియన్ ఏర్పాటు యోచన, పోలీసులు లైసెన్స్డ్ గూండాలని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానం, జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లు, మానవహక్కుల కోర్టుల అధికారాలు-పనితీరు” అంశాలపై కె. బాలగోపాల్‌తో ‘మనభూమి’ ప్రతినిధి ప్రస్తావించగా ఆయన ఈ విధంగా తన అభిప్రాయాలను వ్యక్తీకరించారు.



కె. బాలగోపాల్

# ఫ్యాక్షనిస్టులను ప్రజలే ద్వేషించాలి

దేశంలో నక్సల్ సమస్యపై జాతీయ ప్రణాళికా సంఘం, అనుభవజ్ఞుల కమిటీ వేసింది. ఈ కమిటీలో సభ్యుడైన నేను జాతీయ ప్రణాళిక సంఘానికి కొన్ని సూచనలు చేశాను. వీటిలో అతిముఖ్యమైనది నక్సల్ ఉద్యమాన్ని ఏ విధంగా చూడాలన్నది. ఆ ఉద్యమం వ్యవహారశైలి కారణంగా ప్రభుత్వానికే కాక ప్రజలకు కొన్ని సమస్యలు రావచ్చు. కానీ ఆ ఉద్యమమే ఒక సమస్యగా చూడకూడదు. దానికి నక్సలైటు సమస్య అనడం సబువు కాదు. దీన్ని ఒక జాతీయ సమస్యగా ప్రధానమంత్రి ప్రకటించడం ఉద్యమ ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు పెద్ద సంఖ్యలో పారా మిలట్రీని కోరడం, మన రాష్ట్ర గ్రేహౌడ్స్ దళాలు ఇతర రాష్ట్రాల పోలీసులకు తర్ఫీదు ఇవ్వడానికి ఛత్తీస్‌గడ్ ఒక శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయడం, కోబ్రాలు, సల్వాజుడుం మొదలైన ప్రైవేటు శత్రువుల హింసాత్మకదాడులు ప్రోత్సయించడం మొదలైన వాటిని బట్టి చూస్తే అణచివేతను ప్రధాన మార్గంగా కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్నదని అర్ధమౌతుంది. అందుకే నక్సలైటు ఉద్యమాన్ని గురించి వాస్తవిక కోణంలో నివేదకను ఇవ్వాల్సిన అవసరం ఉంది. నక్సలైటు ఉద్యమం ప్రధానంగా ఒక రాజకీయ ఉద్యమం. అది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదిస్తుంది. దీనికి అణగారిన ప్రజానీకంలో విస్తృతమైన సామాజిక, ఆర్థిక పునాది ఉంది. ఈ పునాదిపై నిలబడి బలప్రయోగం ద్వారా తన రాజకీయ లక్ష్యాన్ని సాధించడానికి నక్సలైటు ఉద్యమం కృషి చేస్తుంది. ఇందులో బలప్రయోగం అనే అంశాన్ని ఎదుర్కోవడానికి మాత్రమే పోలీసులు క్రిమినల్ చట్టాలను వినియోగించాలి. అది కూడా ప్రజాస్వామిక విలువులు పరిధిలోనే మిగిలిన అంశాలను రాజకీయ, సామాజిక, ఆర్థిక చర్యల ద్వారా మాత్రమే ఎదుర్కోవాలి తప్ప పోలీసు, పారా మిలటరీ బలగాలతో కాదు.

రాష్ట్ర ప్రభుత్వం ‘గిరిజన బెటాలియన్’ ఏర్పాటు చేసే యోచన ఎంతమాత్రం సరియైంది కాదు. నక్సలైట్లకు వ్యతిరేకంగా ప్రయోగించడానికి దీనిని ఉద్దేశించారని అర్ధమౌతుంది. నక్సలైట్లకు బలంగా ఉన్న సామాజిక వర్గాల్లో ఆదివాసీలు ఒకరు. కాబట్టి వాళ్ల నుండే పోలీసు యంత్రాంగాన్ని తయారు చేసి వాళ్ల చేతనే దాడి చేయించాలని చూడడం చాలా అభ్యంతరకరమైన ఆలోచన. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం తయారు చేసిన సల్వాజుడుంకు దీనికి మౌళికంగా తేడా లేదు.

1970 సంవత్సరం చివరి రోజుల నుంచి రాయలసీమలో ఫ్యాక్షనిజం గ్రామస్థాయి నుండి ఉంది. ఇది అసెంబ్లీ, పార్లమెంటరీ రాజకీయాల్లోకి పాకి రాష్ట్ర రాజకీయ వ్యవస్థకే ఒక పెనుముప్పుగా పరిణమించింది.

ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్నవారు ప్రత్యర్ధుల చంపడం, ఆ ప్రత్యర్ధులు అధికారంలోకి వచ్చినపుడు వారూ అదే పని చేయడం జరుగుతుంది. ఇటీవల జరిగిన చర్యలను దానిలో భాగంగానే చూడాలి. ఒక తేడా ఏమిటంటే టిడిపి అధికారంలో వున్నప్పుడు తమ ప్రత్యర్ధి ఫ్యాక్షనిస్టులను అణచివేయడానికి పోలీసు యంత్రాంగాన్ని ఎక్కువగా వాడుకోవడం జరిగింది. కాంగ్రెసు పాలనలో అయితే ఫ్యాక్షనిస్టులే స్వయంగా చేతికి మట్టంటించుకుంటున్నారు. ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి ప్రభుత్వం తీసుకోగల చర్యలకంటే ప్రజల్లో రావాల్సిన మార్పు ముఖ్యమైనది. ప్రజలు ఇవాళ తమ ప్రయోజనాల కోసం ఫ్యాక్షనిస్టులను ఆశ్రయించి పెంచుతున్నారు. ఫ్యాక్షనిస్టులను ప్రజలు బందిపోట్లుతో సమానంగా ద్వేషించడం నేర్చుకున్నప్పుడు ఫ్యాక్షనిజం అంతం అవుతుంది. అంతే చాలా మంది భావిస్తున్నట్లు పోలీసు యంత్రాంగాన్ని మరింత కఠినతరం చేయడమనేది సమస్యను పరిష్కరించకపోగా

తెల్లబట్టల గూండాల స్థానంలో ఖాకీబట్టల గూండాలను తీసుకొస్తుంది.

అయితే ఫ్యాక్షనిస్టు వైఖరిని కేవలం పరిటాల రవి, సూర్య ప్రతాపరెడ్డి వంటి హత్య లలో చూడడం తప్పవుతుంది. ఫ్యాక్షనిజం అనేది ఒక ఆలోచనారీతి. కేవలం బాంబు లు, వేటకొడవళ్లే కాదు 'నా గుంపు ప్రయోజ నాలను నేను కాపాడుకుంటాను, ఎదుట గుంపును నాశనం చేస్తాను' అనేది ఫ్యాక్షనిస్టు ఆలోచనారీతి. దీనికి నీతి నియమాలు చట్టం ఏదీ అడ్డంకి కాదు. ప్రస్తుతం సాగునీటి విధానంలోనూ ఇది చొరబడింది. ఇది ప్రజల మధ్య ప్రాంతాల వారీగా జిల్లాల వారీగా ద్వేషం, కక్షలూ రేపుతుంది. దీర్ఘకాలంగా రాష్ట్రంకు చాలా నష్టం కలుగుజేస్తుంది.

'పోలీసులు లైసెన్సుడ్ గూండాలనే వ్యాఖ్యానం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేయనవసరం లేదు. ఇది ప్రజల్లో ప్రచారంలో ఉన్న అభిప్రాయం. ఇటువంటి వ్యాఖ్యానాలు జడ్జీలు విచారణ సమయంలో మౌఖికంగా చేస్తున్నారు తప్ప ఈ స్థితిని సరిచేయడానికి తగిన నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయడానికి వెనుకాడతారు. పోలీసు యంత్రాంగం ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగానికి తగిన విధంగా నడుచుకోవాలన్న ఆకాంక్ష న్యాయవ్యవస్థలో ఉందా అంటే అది అనుమానమే.

**జాతీయ మానవహక్కుల కమిషన్లకు చట్టం ఇచ్చిన అధికారాలు చాలా పరిమితమైనవి. ముఖ్యంగా వాటి ఆదేశాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలనే నియమం దీంట్లో లేదు.**


కమిషన్ల దగ్గరకు వచ్చిన ఫిర్యాదుల మీద వివరణ కోరడమూ ఆ వివరణకు ఫిర్యాదు నుండి జవాబు కోరడమూ దీని ఆధారంగా ఏదో ఒక నిర్ణయం చేయడం జరుగుతుంది. 99 శాతం కేసులు ఈ రకంగానే ఉన్నాయి. కాబట్టి వీటికి ఫిర్యాదులను పరిశోధించే సమగ్ర యంత్రాంగం కల్పించడం అవసరం. ఆ యంత్రాంగానికి నేర పరిశోధనలు పోలీసుల కంటే ఎక్కువ అధికారాలు ఇవ్వడం అవసరం. ఆ యంత్రాంగం కేంద్ర, రాష్ట్ర పోలీసు శాఖల నుంచి వేరుపడి స్వతంత్రంగా వుండాల్సిన అవసరం వుంది. ఇక మానవహక్కుల కోర్టులు అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఎందుకంటే మానవ హక్కులు అతిక్రమణకు సంబంధించిన నేరాలను ఆ కోర్టుల విచారించాలి అన్నారు గాని ఆ నేరాల జాబితాను చట్టంలో పొందు పరచలేదు. నిర్దిష్టమైన నేరారోపణ లేకుండా ఎవ్వరినీ విచారించడం సాధ్యం కాదు కాబట్టి ఇవి నిజమైన మానవహక్కుల కోర్టులుగా పనిచేయాలంటే 'మానవహక్కుల పరిరక్షణ చట్టాన్ని' సవరించి ఆ చట్టం క్రింద గుర్తించిన నేరాల జాబితాను వాటికి వేయగల శిక్షలను అందులో పొందుపరచాలి. 1993లో ఆ చట్టాన్ని చేసినప్పటి నుండి దేశంలో అన్ని మానవహక్కుల సంఘాలు ఈ డిమాండ్‌యే పెడుతున్నాయి. గతంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ పదవులు చేపట్టిన జస్టిస్ రంగనాథ్ మిశ్రా, జస్టిస్ ఆనంద్ తదితరులపైనా, ప్రభుత్వం పైనా ఈ దిశగా ఒత్తిడి చేసినప్పటికీ ప్రభు త్వం నుండి స్పందన లేదు. మానవహక్కుల కమిషన్‌కు ఇచ్చిన అధికారాలు కూడా పరిమితమైనది. దానిలో బాధ్యతలు చేపడు తున్న రిటైర్డ్ న్యాయమూర్తుల లోపాలు కూడా చాలా ఉన్నాయి. రిటైర్డ్ అయిన తరువాత అలంకారప్రాయంగా ఉద్యోగాలు చేస్తూ కాలం గడపడమే వారికి ఆనందంగా ఉంది. ఆ సంస్థ కూడా దానికి తగినట్టుగా ఉంది. ✡


ULTRA SONOGRAM

DDS

# DOLPHIN
## DIAGNOSTIC SERVICES

K.G.H. Road, Maharanipeta, Visakhapatnam-530 002.
Phones : 0891-2561218, 2564113, 2562616, 9866178091



FACILITIES

OPEN MRI
CT SCAN
COLOUR DOPPLER
ULTRA SOUND
DIGITAL X-RAY
EMG & EEG
FULLY EQUIPED LAB

Ambulance Services 24 Hrs.